# ఎస్తేరు 9వ అధ్యాయము

1 రాజు చేసిన తీర్మానమును చట్టమును నెరవేరు కాలము వచ్చినప్పుడు అదారు అను పండ్రెండవ నెల
పదమూడవ దినమున యూదులను జయింపగలుగుదుమని వారి పగవారు నిశ్చయించు కొనిన దినముననే
యూదులు తమ పగవారి మీద అధికారము నొందినట్లు అగుపడెను. 2 యూదులు రాజైన అహష్వేరోషు యొక్క
సంస్థానములన్నిటిలో నుండు పట్టణములయందు తమకు కీడు చేయవలెనని చూచినవారని హతము చేయుటకు
కూడుకొనిరి. వారిని గూర్చి సకల జనులకు భయము కలిగినందున ఎవరును వారి ముందర నిలువలేకపోయిరి. 3
యొర్దెకైని గూర్చిన భయము తమకు కలిగినందున సంస్థానములయొక్క అధిపతులను అధికారులును ప్రభువులును
రాజు పని నడిపించువారును యూదులకు సహాయము చేసిరి. 4 యొర్దెకై రాజుయొక్క నగరులో గొప్పవాడాయెను.
ఈ యొర్దెకై అనువాడు అంతకంతకు గొప్పవాడగుటచేత అతని కీర్తి సంస్థానము లన్నిటియందు వ్యాపించెను. 5
యూదులు తమ శత్రువుల నందరిని కత్తివాత హతముచేసి వారిని నాశనము చేసి మనస్సు తీర తమ విరోధులకు
చేసిరి. 6 షూషను కోటయందు యూదులు ఐదువందలమందిని చంపి నాశనము చేసిరి. 7 హమ్మెదాతా కుమారుడై
యూదులకు శత్రువగు హామాను యొక్క పదిమంది కుమారులైన పర్షందాతా 8 దల్పోను అస్పాతా పోరాతా
అదల్యా అరీదాతా పర్మష్తా 9 అరీసై అరీదై వైజాతా అనువారిని చంపిరి; 10 అయితే కొల్లసొమ్ము వారు
పట్టుకొనలేదు. 11 ఆ దినమున షూషను కోటయందు చంపబడినవారి లెక్క రాజునకు తెలియజెప్పగా12 రాజు
రాణియైన ఎస్తేరుతో – యూదులు షూషను కోటయందు ఐదు వందలమందిని హామాను యొక్క పదిమంది
కుమారులను బొత్తిగా నాశనము చేసియున్నారు; రాజుయొక్క కొదువ స్థానములలో వారు ఏమిచేసియుందురో;
ఇప్పుడు నీ మనవి ఏమిటి? అది నీ కనుగ్రహింప బడును, నీవు ఇంకను అడుగునదేమి? అది దయచేయబడునని
సెలవియ్యగా 13 ఎస్తేరు – రాజవైన తమకు సమ్మతమైన యెడల ఈ దినము జరిగిన చొప్పున షూషనునందున్న
యూదులు రేపును చేయునట్లుగాను, హామాను యొక్క పదిమంది కుమారులు ఉరికొయ్య మీద
ఉరితీయింపబడునట్లుగాను సెలవియ్యుడనెను. 14 ఆలాగు చేయవలచ్చునని రాజు సెలవిచ్చెను; షూషనులో ఆజ్ఞ
ప్రకటింపబడెను; హామాను యొక్క పదిమంది కుమారులు ఉరి తీయింపబడిరి. 15 షూషనునందున్న యూదులు
అదారు మాసమున పదునాలుగవ దినమందు కూడుకొని, షూషనునందు మూడు వందలమందిని చంపివేసిరి;
అయితే వారు కొల్లసొమ్ము పట్టుకొనలేదు16 రాజు సంస్థానములయందుండు తక్కిన యూదులు కూడుకొని,
తమ ప్రాణములను రక్షించుకొనుటకై పూనుకొని అదారు మాసము పదమూడవ దినమందు తమ విరోధులలో
డెబ్బది యయిదువేల మందిని చంపివేసి, తమ పగవారి వలన బాధలేకుండ నెమ్మది పొందిరి; అయితే వారును
కొల్లసొమ్ము పట్టుకొనలేదు. 17 పదునాలుగవ దినమందును వారు నెమ్మదిపొంది విందుచేసికొనుచు సంతోషముగా
నుండిరి. 18 షూషనునందున్న యూదులు ఆ మాసమందు పదమూడవ దినమందును పదునాలుగవ దినమందును
కూడుకొని పదునైదవ దినమందు నెమ్మది పొంది విందుచేసికొనుచు సంఒతషముగా నుండిరి. 19 కాబట్టి
ప్రాకారములేని ఊళ్లలో కాపురమున్న గ్రామవాసులైన యూదులు అదారు మాసము పదు నాలుగవ దినమందు
సంతోషముగానుండి – అది విందుచేయదగిన శుభదినమనుకొని ఒకరికొకరు బహుమానములను పంపించుకొనుచు

వచ్చిరి. 20 యొర్దెకై యీ సంగతులను గూర్చి రాజైన అహష్వేరోషు యొక్క సంస్థానములన్నిటికి సమీపముననేమి
దూరముననేమి నివసించియున్న యూదులకందరికి పత్రికలను పంపి 21 – యూదులు తమ పగవారిచేత
బాధపడక నెమ్మది పొందిన దినములనియు, వారి దుఃఖము పోయి సంతోషము వచ్చిన నెల అనియు, వారు
మూల్గుట మానిన శుభదినమనియు, ప్రతి సంవత్సరము అదారు నెలయొక్క పదునాలుగవ దినమును పదునైదవ
దినమును వారు ఆచరించుకొనుచు 22 విందుచేసికొనుచు సంతోషముగా నుండి ఒకరికొకరు బహుమానములను,
దరిద్రులకు కానుకలను, పంపతగిన దినములనియు వారికి స్థిరపరచెను. 23 అప్పుడు యూదు తాము
ఆరంభించినదానిని యొర్దెకై తమకు వ్రాసిన ప్రకారముగా నెరవేర్చుదుమని యొప్పుకొనిరి. 24 యూదులకు శత్రువగు
హమ్మెదాతా కుమారుడైన అగాగీయుడగు హామాను యూదులను సంహరింపదలచి వారిని నాశనపరచి నిర్మూలము
చేయవలెనని, పూరు, అనగా చీటి వేయించియుండగా 25 ఎస్తేరు, రాజు ఎదుటికి వచ్చిన తరువాత రాజు
అతడు యూదులకు విరోధముగా తలపెట్టిన చెడుయోచన తన తలమీదకే వచ్చునట్లుగా చేసి, వాడును వాని
కుమారులును ఉరికొయ్యమీద ఉరితీయ బడునట్లుగా ఆజ్ఞ వ్రాయించి ఇచ్చెను. 26 కావున ఆ దినములు పూరు
అనుపేరును బట్టి పూరీము అనబడెను. ఈ ఆజ్ఞలో వ్రాయబడిన మాటలన్నిటినిబట్టియు, ఈ సంగతినిబట్టియు,
తాము చూచినదాని నంతటినిబట్టియు, తమ మీదికి వచ్చినదానినిబట్టియు 27 యూదులు ఈ రెండు
దినములనుగూర్చి వ్రాయబడిన ప్రకారముగా ప్రతి సంవత్సరము వాటి నియామక కాలమునుబట్టి వాటిని
ఆచరించెదమనియు, ఈ దినములు తరతరముగా ప్రతి కుటుంబములోను ప్రతి సంస్థానములోను ప్రతి
పట్టణములోను జ్ఞాపకము చేయబడునట్లుగా ఆచరించెదమనియు,28 పూరీము అను ఈ దినములను యూదులు
ఆచరింపకయు, తమ సంతతివారు వాటిని జ్ఞాపకముంచుకొనకయు మానకుండునట్లు నిర్ణయించుకొని, ఆ
సంగతిని మరిచిపోకుండునట్లు, తమమీదను, తమ సంతతివారి మీదను, తమతో కలిసికొనిన వారిమీదను ఇది
యొక బాధ్యతగా ఉండునని ఒప్పుకొనిరి. 29 అప్పుడు పూరీమును గూర్చి వ్రాయబడిన యీ రెండవ ఆజ్ఞను
దృఢపరచుటకు అబీహాయిలు కుమార్తెయును రాణియునైన ఎస్తేరును యూదుడైన యొర్దెకైయును ఖండితముగా
వ్రాయించిరి30 మరియు యూదుడైన యొర్దెకైయును రాణియైన ఎస్తేరును యూదులకు నిర్ణయించిన దానినిబట్టి
వారు ఉపవాస విలాప కాలములు ఏర్పరచుకొని, అది తమమీదను తమ వంశపు వారిమీదను ఒక బాధ్యతయని
యెంచుకొని వాటిని జరిగించెదమని యొప్పుకొనిన ప్రకారముగా 31 ఈ పూరీము అను పండుగ దినములను
స్థిరపరచుటకు అతడు అహష్వేరోషు యొక్క రాజ్యమందుండు నూట ఇరువదియేడు సంస్థానములలోనున్న
యూదులకందరికి వారి క్షేమము కోరునట్టియు, విశ్వాసార్థ్యములగు నట్టియు మాటలుగల పత్రికలు పంపెను. 32
ఈలాగున ఎస్తేరు యొక్క ఆజ్ఞచేత ఈ పూరీము యొక్క సంగతులు స్థిరమైన గ్రంథములో వ్రాయబడెను.

# Esther 9

[1]Now in the twelfth month, that is, the month Adar, on the thirteenth day of the same, when the king’s commandment and his decree drew near to be put in execution, in the day that the enemies of the Jews hoped to have power over them, (though it was turned to the contrary, that the Jews had rule over them that hated them;)

2The Jews gathered themselves together in their cities throughout all the provinces of the king Ahasuerus, to lay hand on such as sought their hurt: and no man could withstand them; for the fear of them fell upon all people.

3And all the rulers of the provinces, and the lieutenants, and the deputies, and officers of the king, helped the Jews; because the fear of Mordecai fell upon them.

4For Mordecai was great in the king’s house, and his fame went out throughout all the provinces: for this man Mordecai waxed greater and greater.

5Thus the Jews smote all their enemies with the stroke of the sword, and slaughter, and destruction, and did what they would unto those that hated them.

6And in Shushan the palace the Jews slew and destroyed five hundred men.

7And Parshandatha, and Dalphon, and Aspatha,

8And Poratha, and Adalia, and Aridatha,

9And Parmashta, and Arisai, and Aridai, and Vajezatha,

10The ten sons of Haman the son of Hammedatha, the enemy of the Jews, slew they; but on the spoil laid they not their hand.

11On that day the number of those that were slain in Shushan the palace was brought before the king.

12And the king said unto Esther the queen, The Jews have slain and destroyed five hundred men in Shushan the palace, and the ten sons of Haman; what have they done in the rest of the king’s provinces? now what is thy petition? and it shall be granted thee: or what is thy request further? and it shall be done.

13Then said Esther, If it please the king, let it be granted to the Jews which are in Shushan to do to morrow also according unto this day’s decree, and let Haman’s ten sons be hanged upon the gallows.

14And the king commanded it so to be done: and the decree was given at Shushan; and they hanged Haman’s ten sons.

15For the Jews that were in Shushan gathered themselves together on the fourteenth day also of the month Adar, and slew three hundred men at Shushan; but on the prey they laid not their hand.

16But the other Jews that were in the king’s provinces gathered themselves together, and stood for their lives, and had rest from their enemies, and slew of their foes seventy and five thousand, but they laid not their hands on the prey,

17On the thirteenth day of the month Adar; and on the fourteenth day of the same rested they, and made it a day of feasting and gladness.

18But the Jews that were at Shushan assembled together on the thirteenth day thereof, and on the fourteenth thereof; and on the fifteenth day of the same they rested, and made it a day of feasting and gladness.

19Therefore the Jews of the villages, that dwelt in the unwalled towns, made the fourteenth day of the month Adar a day of gladness and feasting, and a good day, and of sending portions one to another.

20And Mordecai wrote these things, and sent letters unto all the Jews that were in all the provinces of the king Ahasuerus, both nigh and far,

21To stablish this among them, that they should keep the fourteenth day of the month Adar, and the fifteenth day of the same, yearly,

22As the days wherein the Jews rested from their enemies, and the month which was turned unto them from sorrow to joy, and from mourning into a good day: that they should make them days of feasting and joy, and of sending portions one to another, and gifts to the poor.

23And the Jews undertook to do as they had begun, and as Mordecai had written unto them;

24Because Haman the son of Hammedatha, the Agagite, the enemy of all the Jews, had devised against the Jews to destroy them, and had cast Pur, that is, the lot, to consume them, and to destroy them;

25But when Esther came before the king, he commanded by letters that his wicked device, which he devised against the Jews, should return upon his own head, and that he and his sons should be hanged on the gallows.

26Wherefore they called these days Purim after the name of Pur. Therefore for all the words of this letter, and of that which they had seen concerning this matter, and which had come unto them,

27The Jews ordained, and took upon them, and upon their seed, and upon all such as joined themselves unto them, so as it should not fail, that they would keep these two days according to their writing, and according to their appointed time every year;

28And that these days should be remembered and kept throughout every generation, every family, every province, and every city; and that these days of Purim should not fail from among the Jews, nor the memorial of them perish from their seed.

29Then Esther the queen, the daughter of Abihail, and Mordecai the Jew, wrote with all authority, to confirm this second letter of Purim.

30And he sent the letters unto all the Jews, to the hundred twenty and seven provinces of the kingdom
of Ahasuerus, with words of peace and truth,
31To confirm these days of Purim in their times
appointed, according as Mordecai the Jew and Esther the queen had enjoined them, and as they had
decreed for themselves and for their seed, the matters of the fastings and their cry.
32And the decree
of Esther confirmed these matters of Purim; and it was written in the book.